# గులాబీ గుబాళింపు

## బీఆర్‌ఎస్‌లో చేరికల వెల్లువ



వేల్పూర్‌లో యువజన సంఘాల సభ్యులు, యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



మెంట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

వేల్పూర్/మోపాల్ (ఖలీల్‌వాడి)/ డిచ్‌పల్లి/ నిజామాబాద్ రూరల్/ఆర్మూర్/బోధన్/ఆర్మూర్‌టౌన్/ ఖలీల్‌వాడి,, నవంబర్ 1 : సీఎం కేసీఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేల్పూర్ మండలంలోని మోతె గ్రామానికి చెందిన శివాజీ, అంబేద్కర్, 11 స్టార్, ఫ్రెండ్స్, శ్రీకృష్ణ యాదవ, రాయల్ యూత్ సభ్యులు భీమ్‌గల్ పట్టణ యువకులు సుమారు 300 మంది మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో..**

బీఆర్‌ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్‌ఎస్‌లో చేరారు. మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం ఆధ్వర్యంలో సుమారు 30 కుటుంబాలు సర్పంచ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరగా.. బాజిరెడ్డి గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు 42 మంది బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రూరల్ మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు 28 మంది ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీ అంశాల నీరజా స్వామి, మైనార్టీ నాయకుడు అక్బర్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరారు.

**ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో..**

ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో నందిపేట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్సాగౌడ్, ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన అల్లెపు బుచ్చిరాజు, మహిళలు బుధవారం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ లో చేరారు. వారికి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మార గంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. పెర్కిట్‌కు చెందిన మైనార్టీ యూత్ సభ్యులు, మార్కెట్ వ్యాపార సమూదాయ యజమానులు ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్‌రెడ్డి సమక్షంలో పారీలో చేరారు.



అంకాపూర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో..**

బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన మాజీ కౌన్సిలర్లు డి.శ్రీనివాస్‌రావు, జి.శేఖర్‌తోపాటు ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాంబాబుతోపాటు నాగులు, నయీం ఆ పార్టీకి రాజీనామాచేసి బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే షకీల్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో బోధన్ పట్టణంలో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరారు.

**అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో**

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, నగర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. నగరంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు బహుజన కాలనీకి చెందిన సుమారు 500 మంది పార్టీలో చేరారు. గోల్ హనుమాన్ వైశ్య సంఘం అధ్యక్షుడు, జెండా బాలాజీ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిన్నగంగారాం పార్టీలో చేరగా.. బిగాల గణేశ్ గుప్తా గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.




నగరంలో సీపీఎం నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బోధన్ మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్‌రావు, శేఖర్, సీనియర్ నాయకుడు రాంబాబు

## ఎంసీఎంసీ అనుమతి లేకుండా సామాజిక మాధ్యమాల్లో ఎన్నికల ప్రచారం చేయొద్దు

నిజామాబాద్ స్పోర్ట్స్/కామారెడ్డి, నవంబర్ 1 : మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా సోషల్ మీడియా, వెబ్‌సైట్లలో, రేడియో (ఎఫ్‌ఎం)లో ఎన్నికల ప్రచారం చేయరాదని నిజామాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర జితేశ్ వీ పాటిల్ బుధవారం వేర్వేరుగా ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, సామాజిక మాధ్యమాలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ట్విట్టర్, రేడియో, ఎఫ్‌ఎం ఛానళ్లు తదితర మాధ్యమాల్లో ఎన్నికల ప్రకటనలు జారీ చేయాలనుకున్న వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘన వివరాలపై సోషల్ మీడియాలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్లు స్పష్టంచేశారు.

# ఏకగ్రీవ తీర్మానాల జోరు

## మంత్రి వేములకు మద్దతుగా..



వేల్పూర్‌లో తీర్మాన పత్రాన్ని మంత్రికి అందజేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి, నవంబర్ 1: బాల్కొండ నియోజకవర్గ చింద కళాకారుల సంఘం, మోర్తాడ్ మండల ఆదర్శ మున్నూరుకాపు సంఘం ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్‌రెడ్డికి మా ఓటు అంటూ పలువురు సంఘ నేతలు, మహిళలు ముక్తకంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలను వేల్పూర్‌లో మంత్రికి అందజేశారు. మోర్తాడ్ మండలం ధర్మోరాకు చెందిన నేషనల్ ఫ్రంట్ సంఘం–2 సభ్యులు మంత్రికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మానం పత్రాన్ని మంత్రికి అందజేశారు. కమ్మర్‌పల్లి మండలంలోని అమీర్‌నగర్ గ్రామ పరిధిలోని బిల్యానాయక్ తండాలోని మొత్తం 35 గిరిజన కుటుంబాలు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. తండాలోని సేవాలాల్, జగదాంబా ఆలయ ఆవరణలో బుధవారం సమావేశమైన గిరిజనులు దైవసాక్షిగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా నిలిచి గెలిపించుకుంటామని ప్రకటించారు. బాల్కొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం, గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడం, పోడుపట్టాలిచ్చి మాట నిలుపుకున్న కేసీఆర్ ప్రభుత్వానికి ఎల్లవేళలా పూర్తి మద్దతు ఉంటుందని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు.

## సీఎం కేసీఆర్‌కు మద్దతుగా..



మల్కాపూర్‌లో తీర్మాన పత్రాన్ని సర్పంచ్ రాంరెడ్డికి అందజేస్తున్న రజక సంఘం సభ్యులు

బీబీపేట్, నవంబర్ 1 : సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బీబీపేట్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో కుమ్మరి, రజక సంఘాల సభ్యులు సర్పంచ్ రాంరెడ్డికి ఏకగ్రీంగా తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు చూసి బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఇస్తూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశామన్నారు.

## ఎమ్మెల్యే సురేందర్‌కు మద్దతుగా..



ఎమ్మెల్యే సురేందర్‌కు మద్దతు ప్రకటిస్తున్న వజ్జపల్లి గ్రామస్తులు

సదాశివనగర్, నవంబర్ 1: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా జాజాల సురేందర్‌ను భారీ మోజార్టీతో గెలిపించేందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు వజ్జపల్లి గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యేను బుధవారం కలిసి మద్దతు తెలిపారు. గ్రామం మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో సురేందర్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సర్పంచ్ ఎర్రం నర్సయ్య, చాకలి శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.